క్లుప్తంగా

నేడు ముత్యాలమ్మ పండుగ

కోదాడ : కోదాడ పట్టణంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాతానగర్‌లోని అమ్మవారి దేవాలయం, ప్రభుత్వ వైద్యశాలలోని దేవాలయాలను సుందరంగా అలంకరించారు. అమ్మవారికి బోనాలు చెల్లించిన అనంతరం పట్టణంలో ప్రభబండ్లతో ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నోట్ బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని గారకుంటతండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ జి.బాబునాయక్‌లు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఎర్రంశెట్టి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బి.కోటయ్య, వైస్ చైర్మన్ జిలకర రామస్వామి, కోశాధికారి లింగబోయిన రామకృష్ణ, ఉపాధ్యాయుడు గోవింద్ తదితరులు ఉన్నారు.

ప్రతిపౌరుడు దేశభక్తి కలిగి ఉండాలి



కేఆర్ఆర్ కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తదితరులు

కోదాడ : ప్రతిపౌరుడు దేశం పట్ల గౌరవం, దేశభక్తి కలిగి ఉండాలని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్ కోరారు. ఆజాదీకా అమృతోత్సవ్‌లో భాగంగా శనివారం కళాశాలలో కమ్యూనిటీ రేడియో 90.4 ఎఫ్ఎం, కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో 'నా భూమి- నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆయన మొక్కలు నాటి అనంతరం విద్యార్థులచేత ప్రమాణం చేయించారు. కమ్యూనిటీ రేడియో ఫౌండర్ బాదె రాము, ఎన్ఎస్ఎస్ అధికారి వేముల వెంకటేశ్వర్లు, రేడియో వ్యాఖ్యాతలు రాము, హసీనా, అధ్యాపకులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, గురవయ్య, వాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ నుంచి ఇద్దరి సస్పెన్షన్

హుజూర్‌నగర్ : వైఎస్సార్ తెలంగాణ పార్టీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి రవి కుమార్, మఠంపల్లి మండల మాజీ అధ్యక్షుడు బలుసుపాటి రవి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాలపడుతున్నందున ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు (జేవీఆర్) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుంచి పార్టీకి వారికి ఎటువంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని 22వ వార్డు బీసీ హాస్టల్ సమీపంలో విద్యుదాఘాతంతో శనివారం గేదె మృతి చెందింది. విద్యుత్ లైన్ తెగిపడటంతో అటుగా వెళ్లిన గేదెకు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందినట్లు బాధితుడు పైడి రాజు తెలిపారు. గేదె విలువ లక్ష ఉంటుందన్నారు. విద్యుత్ తీగలు తెగికిందపడే ప్రమాదం ఉందని విద్యుత్ అధికారులకు గతంలో తెలిపినా పట్టించుకోలేదని వారి నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని బాధితుడు ఆరోపించారు.

కేజీబీవీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో నాన్ టీచింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లో ఈ నెల 29వ తేదీన నిర్వహించబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్‌కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉమాలక్ష్మి, ఇందిరా, నాగమణి, మంగమ్మ, అంజమ్మ, అలివేలు, దీనారాణి, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

కౌన్సిలింగ్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : కౌన్సిలింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హోం సైంటిస్ డాక్టర్ సుగంధీ అన్నారు. శనివారం గడ్డిపల్లిలోని పల్లె దవాఖానలో డైట్, కుటుంబ కౌన్సిలింగ్, సమాచార కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి చెప్పారు. కుటుంబ, వ్యక్తిగత, విద్య, మానసిక ఒత్తిడి వంటి సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమాచార కేంద్రాల ద్వారా ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రైతులకు సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానికులు లక్ష్మి, ధనమ్మ, పద్మ, లక్ష్మి, ప్రసాద్, వెంకటనర్సమ్మ, మరియమ్మ, జానీ బషీర్ అంగన్‌వాడీ టీచర్లు బషీరబేగం, అనిత, సాయమ్మ, రావేఫ్ విద్యార్థినులు శ్వేత, స్నేహ, సింధు, అక్షిత, హర్షిత, మధుమిత్ర, రజిత, నాజ్మిన్, పుష్ప ఉన్నారు.

హరిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : హరిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డులో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అటవీ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృక్షాలతోనే మానవజాతి మనుగడ

హుజూర్‌నగర్ : మానవజాతి మనుగడకు వృక్షాలు ఎంతో అవసరమని, అందుకే సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం కోటి వృక్షార్చనలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కమిషనర్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

గరిడేపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పరెడ్డిగూడెంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ కన్నంతరెడ్డి వనజ, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్, కృష్ణనాయక్, కార్యదర్శి రేణుక, గురవయ్య, వీరస్వామి తదితరులు ఉన్నారు.

హరితహారం మొక్కలను సంరక్షించాలి

మునగాల : హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా శనివారం మండలంలోని మునగాల, బరాఖత్‌గూడెం గ్రామాల్లో కోటి వృక్షార్చన కార్యక్రమంలో మొక్కలు నాటి మాట్లాడారు. ఎంపీపీ ఎలక బిందు మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, కొప్పుల వీరమ్మ, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, ఏపీఓ శైలజ, ఫీల్డు అసిస్టెంట్లు కృష్ణవేణి, సులోచన, ఈసీ, రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శ్వేత, వెంకటేశ్వర్లు, టీపీ శేఖర్, శ్రీధర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

నడిగూడెం : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కాగితరామచంద్రాపురంలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఏపీఓ నగేష్, సర్పంచ్‌లు వెంకటనర్సయ్య, నాగలక్ష్మి, వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



కోదాడ : మొక్క నాటుతున్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, కమిషనర్, విద్యార్థులు



హుజూర్‌నగర్ : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, తదితరులు

ఆకుపచ్చ తెలంగాణే కేసీఆర్ లక్ష్యం

కోదాడరూరల్ : ఆకుపచ్చ తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండలో నిర్వహించిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. ఎంపీడీఓ విజయశ్రీ, ఏపీఓ తానియా, కార్యదర్శి ఫాతిమా, శేషు, సురేష్, గీత, సలీం, వెంకటేశ్వర్లు, నాగయ్య ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

చిలుకూరు : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు అన్నారు. శనివారం చిలుకూరులో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. మండల వ్యాప్తంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ ఇబ్రహీం, సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ రమణ నాగయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ జనార్దన్, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, ఈసీ మాధవి, టీఏ స్రవంతి, కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పచ్చని వాతావరణం ఏర్పాటు చేయాలి

మఠంపల్లి : మొక్కలు నాటి గ్రామాల్లో పచ్చని వాతావరణం ఏర్పాటు చేయాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మఠంపల్లి, బక్కమంతులగూడెం, గుర్రంబోడుతండా, క్రిష్ణాతండా గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటి మాట్లాడారు. అనంతరం గుర్రంబోడుతండాలో పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎం.జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమ, హెచ్ఎం.సత్యనారాయణ, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు దస్రు నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వృక్షసంపదతో పర్యావరణ సమతుల్యత

పాలకవీడు : పర్యావరణ సమతుల్యత వృక్ష సంపదతోనే సాధ్యమవుతుందని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'వన్ డే వన్ క్రోర్ ప్లాంటేషన్' పిలుపులో భాగంగా మండల పరిధిలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ భూముల్లో ఉద్యోగులు, కార్మికులు, కాలనీవాసులు, విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి శనివారం 3, 500 మొక్కలు నాటారు. కార్యక్రమంలో పరిశ్రమ సీజీఎం ఎస్.నాగమల్లేశ్వరరావు, జీఎం ఎండీ.మస్తాన్, రావిపహాడ్ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఫారెస్ట్ బీట్ అధికారి తుల్సానాయక్, పరిశ్రమ వివిధ విభాగాధిపతులు పీఎస్.రావు, పి.నరసింహారెడ్డి, జగన్‌మోహన్‌రావు, గోపాలకృష్ణ, ప్రవీణ్‌కుమార్, తిరుపతిరావు, రమణ, రమేష్, శ్రీనాథ్, వెంకటేశ్వర్లు, కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కల్లూరులో శనివారం ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్యలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఏపీఓ శేఖర్, సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీ లింగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, నాయకులు జగతయ్య, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

మొక్కలతోనే మానవుని మనుగడ

కోదాడరూరల్ : మొక్కలపైనే మానవుని మనుగడ ఆధారపడి ఉందని, వాటిని నాటి సంరక్షించాలని కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు అన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగలక్ష్మి, లింగ్య, పసుపులేటి ముత్తయ్య, శెట్టి రామానాయుడు, ఖాసీంసాహెబ్, లతీఫ్ తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మోతె : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి రక్షించాలని రాఘవాపురం గ్రామ సర్పంచ్ గుండాల గంగులు అన్నారు. శనివారం గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాలకవీడు : మొక్కలు నాటుతున్న డెక్కన్ సిమెంట్ పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు, కాలనీవాసులు



కోదాడరూరల్: కూచిపూడిలో మొక్కలు నాటుతున్న ఎంపీటీసీ కోటేశ్వరరావు, తదితరులు



నడిగూడెం : కాగితరామచంద్రాపురంలో మొక్క నాటుతున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు



చిలుకూరు : మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు



మఠంపల్లి : మొక్కలు నాటుతున్న ఎంపీపీ పార్వతి, ఎంపీడీఓ జానకిరాములు



నేరేడుచర్ల : కల్లూరులో మొక్కలు నాటుతున్న ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ నర్సయ్య



గరిడేపల్లి : పరెడ్డిగూడెంలో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మోతె : మొక్కలు నాటుతున్న సర్పంచ్ గంగులు, అధికారులు, గ్రామస్తులు



మునగాలలో మొక్క నాటుతున్న జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బొల్లం పూజలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని బండపాలెంలో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లయ్యకు టికెట్ వస్తే పూజలు నిర్వహిస్తామని మొక్కిన ఖానాపురం సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే వచ్చి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లయ్యయాద్‌కు మరోసారి భారీ మెజార్టీతో గెలుపించుకుందామని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

మునగాల : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ పాఠశాలలో చంద్రయాన్-3 విజయోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాయలు, మంత్రాలు ఉండవని, గారడీ వారు చేసే మ్యాజిక్కులు, బాబాలు చేసే ట్రిక్స్ అన్నీ సైన్స్ ప్రయోగంలో భాగాలేనని, వాటిని కేవలం ప్రయోగాలుగా మాత్రమే భావించాలని అన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ ఇంద్రజాల అధ్యాపకుడు మాట్లాడుతూ ఎవరైతే పరిశీలిస్తారో వారు మాత్రమే పరిశోధకులు అవుతారన్నారు. అనంతరం మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ముందుగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి, చైర్మన్ పుష్పలత, హెచ్ఎం నతీష్, ఉపాధ్యాయులు సైదులు, ఆంజనేయులు, జనార్దన్, బద్రి, జ్యోతి , అశ్విని పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం



ప్రచారం నిర్వహిస్తున్న పందిరి నాగిరెడ్డి

కోదాడ : బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పందిరి నాగిరెడ్డి అన్నారు. 'గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం'లో భాగంగా శనివారం కోదాడ పట్టణంలోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దోచుకుంటుందని ఆరోపించారు. కోదాడ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీ అవకాశం ఇస్తే తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానన్నారు. జలందర్, పాషా, రామకోటయ్య, రాజేష్, సాయి, కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం దొండపాడు ఎంపీటీసీ సంధ్యారాణి శేషు, హుజూర్‌నగర్ వార్డ్ మాజీ కౌన్సిలర్ కాల్వపల్లి బ్రహ్మారెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, ఎంపీటీసీ సైదిరెడ్డి, నాయకులు ఎం.సత్యనారాయణరెడ్డి, పి.శ్రీనివాసరావు, రంగారెడ్డి, నరసింహారావు, కలగొట్ల కోటిరెడ్డి, సత్యం, రోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భసవయ్య, సర్పంచ్ శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బాల వెంకటరెడ్డి, సైదులుయాదవ్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, శివ యాదవ్, వీరనాగిరెడ్డి, వెల్లటూరు సర్పంచ్ గురవయ్య తదితరులు ఉన్నారు.


పాటల సీడీ ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోరుతూ బీఆర్ఎస్ గరిడేపల్లి మండల ఆధికార ప్రతినిధి రాంసైదులు రాసిన మనసున్న నేత మాసైదన్న పాటల సీడీని ఎమ్మెల్యే శనివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటల పురిటిగడ్డ పొనుగోడులో పేదరిక కుటుంబంలో పుట్టిన రాంసైదులు ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నాడని అన్నారు. అతని సాహిత్యం మరింత వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల నాయకులు పెండెం శ్రీనివాస్‌గౌడ్, కడియం వెంకట రెడ్డి, కృష్ణానాయక్, ఎస్.ప్రసాద్, శ్రీనునాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలో పాల్గొనాలి

● మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి కోరారు. శనివారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్తకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒకరిని సమన్వయకర్తగా ఎంపిక చేయాలని కోరారు. రానున్న తొంబై రోజులు ఎంతో కీలకమని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, వరప్రసాద్‌రెడ్డి, పారా సీతయ్య, కోటిరెడ్డి, పాలూరి సత్యనారాయణ, సంతోష్‌రెడ్డి, చింతలపాటి శ్రీనివాస్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

29,30 తేదీల్లో మండల స్థాయి క్రీడలు

హుజూర్‌నగర్ : ఈనెల 29, 30 తేదీల్లో మండల స్థాయి పాఠశాలల క్రీడలు నిర్వహించాలని నిర్ణయించినట్లు బాలికల ఉన్నత పాఠశాల పిజికల్ డైరెక్టర్ రేణుక తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని పీఈటీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 29న బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, 30న బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, పీటీలు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, బాలసైదులు, రాంబాబు, కృష్ణ, విజయ్, అనిల్ పాల్గొన్నారు.

పాలకవీడు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 28, 29 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి చత్రునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు పీఈటీలను సంప్రదించాలన్నారు.

ఆశ వర్కర్లకు పారితోషికం పెంచాలని ధర్నా




చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

చిలుకూరు : తమకు పారితోషికం పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ వర్కర్ల పారితోషకాన్ని రూ.18 వేలకు పెంచాలని కోరారు. సీపీఎం సీనియర్ నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు రాధాకృష్ణ, ఆశ వర్కర్లు లింగమ్మ, సుశీల, శైలజ, మున్ని, సరిత, పద్మా, సుహాసిని, నాగమణి, రుక్మిణి, కలీదా, కళావతి పాల్గొన్నారు.

నిధులు మంజూరుపై హర్షం

మోతె : మండలంలోని విభళాపురం-నాయకన్‌గూడెం, అన్నారిగూడెం- కరక్కాయలగూడెం గ్రామానికి వెళ్లే లింకు రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ చొరవతో పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.5 కోట్ల నిధులు మంజూరు కావడంపై ఆయా గ్రామాల ప్రజలు శనివారం హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఏపూరి వీరస్వామి, రైతులు శ్రీనివాసరెడ్డి, వెంకన్న, రామ్మూర్తి, శ్రీకాంత్, శేషగిరి తదితరులు ఉన్నారు.

● పాఠశాలలో బోనాలు



నేరేడుచర్ల : అంజలి స్కూల్ విద్యార్థులు శనివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాలు ఎత్తుకొని కోలాట ప్రదర్శనతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

కోదాడ : మానవసేవే మాధవసేవ, ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అని భావించి, ఆచరించిన మంచి మనిషి మదర్ థెరిస్సా అని పందిరి పౌండేషన్ అధ్యక్షుడు పందిరి నాగిరెడ్డి అన్నారు. శనివారం మదర్ థెరిస్సా 113వ జయంతిని పురస్కరించుకొని కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చలిగంటి రామారావు, పంది తిరపతయ్య, పంది కళ్యాణ్, పాముల భాస్కర్, గాదె రామారావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : భారతరత్న అవార్డు గ్రహీత మదర్ థెరిస్సా జయంతి వేడుకలను హుజూర్‌నగర్‌లో శనివారం డీఎస్ఆర్ ట్రస్ట్, పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని ఆకుపాములలో శనివారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ సాటి మనుషులపై ప్రేమ, దయ కలిగి ఉండడమే కాక సేవా చేసే గుణం కలిగి ఉండాలని దేశప్రజలకు నేర్పిన ఘనత మదర్ థెరిస్సాకే దక్కిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, కేసగాని రమేష్, దొంతగాని నవీన్, దొంతగాని నాగరాజు, చట్టు కోటేశ్వరరావు, పోలంపల్లి మణి, కానిస్టేబుల్ పోలంపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్, అశోక్‌కుమార్, యాదగిరి, వెంకటకృష్ణ, షబీనా తదితరులు ఉన్నారు.



కోదాడ : మదర్ థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్ల : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

డొంక ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

మోతె : మండల కేంద్రం నుంచి కేశవాపురం వెళ్లే బీటీ రహదారి పక్కన ఉన్న తుమ్మల చెరువుకు వచ్చే వరద కాల్వ, రైతులు నడిచే దారి (డొంక)ని ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మోతె గ్రామ రైతులు కోరారు. ఈమేరకు శనివారం మోతె తహసీల్దార్ ప్రకాష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. రైతులు బొక్క సతీష్‌రెడ్డి, బొక్క వెంకటరెడ్డి, బొక్క లింగారెడ్డి, లచ్చుమళ్ల వెంకటయ్య, అప్పల రాములు, ఎల్.సత్యం, కారింగుల కనకయ్య, మల్లారెడ్డి, గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం నర్సింహపురంనకు చెందిన బారి లక్ష్మయ్య -మంగమ్మ దంపతుల మనుమరాలు సాన్విక అన్నప్రాసన వేడుక సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ, బారి సతీష్ -అఖిల, రాజ, కవిత, వేణు, మంగమ్మ, నాగేశ్వరరావు, సతీష్, ఆశ్రమ కోఆర్డినేటర్ జ్యోతి పాల్గొన్నారు.

హైదరాబాద్ బస్సు నడిచేందుకు..

● రహదారిని బాగు చేసిన సర్పంచ్



యాతవాకిళ్ల వద్ద రహదారికి అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు వెళ్లేందుకు గాను యాతవాకిళ్ల వద్ద రోడ్డుపై కంపచెట్లు, గుంతలమయంగా ఉండటంతో సర్పంచ్ సర్పంచ్ లక్ష్మీనరసింహ శనివారం మరమ్మతుల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రాత్రి 9:30 గంటలకు మిర్యాలగూడ డిపో నుంచి ఆర్టీసీ బస్సు వయా గరిడేపల్లి మీదుగా యాతవాకిళ్లకు చేరుకుంటుందన్నారు. తిరిగి ప్రతినిత్యం ఉదయాన్నే యాతవాకిళ్ల నుంచి కల్మల్‌చెర్వు, గరిడేపల్లి, నల్లగొండ మీదుగా హైదరాబాద్‌కు చేరుకుంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు గొట్టం ప్రకాశ్, కాశయ్య, చిన్న శ్రీను, డాక్టర్.సత్యం, నరేష్, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.